# బొడ్డెమ్మా బొడ్డెమ్మా వలలో

బొడ్డెమ్మా బొడ్డెమ్మా వలలో
బిడ్డాలెందారే వలలో
నీ బిడ్డ నిలగౌరు వలలో
నిత్యమల్లె చెట్టేసె వలలో
నిత్యమల్లె చెట్టుకు వలలో
నిత్యె నీళ్ళు పోసి వలలో
కాయల్లు పిందెల్లు వలలో
ఘనమయినా కాతా వలలో
కాయలని దెంపి వలలో
కడవల్లా పోసి వలలో
పిందెలన్ని దెంపి వలలో
బిందెల్ల నింపి వలలో
పండ్లన్నీ దెంపీ వలలో
బండ్లల్లో పోసి వలలో
పోయెనే ఆ బండీ వలలో

శ్రీశైలం దాకా వలలో

శ్రీశైల మల్లేశా వలలో

పండ్లోయి పండ్లు వలలో

ఏం పండ్లోగానీ వలలో

ఎంతా ఘుమ ఘుమ వలలో

చూసెటోరెగానీ వలలో

కొనెటోరే లేరు వలలో

ఆన్నించి ఆ బండీ వలలో

తిరుపాతీదాకా వలలో

తిరుపతీ వెంకన్నా వలలో

పండ్లోయి పండ్లు వలలో

ఏం పండ్లోగానీ వలలో

ఎంతా ఘుమ ఘుమ వలలో

చూసెటోరెగానీ వలలో

కొనెటోరే లేరు వలలో

ఆన్నించి ఆ బండీ వలలో

భద్రాచలం దాకా వలలో

భద్రాచలం రామన్న వలలో

పండ్లోయి పండ్లు వలలో

ఏం పండ్లోగానీ వలలో

ఎంతా ఘుమ ఘుమ వలలో

చూసెటోరెగానీ వలలో

కొనెటోర లేరు వలలో

ఆన్నించి ఆ బండీ వలలో

కాశీదాకాణు వలలో

కాశీవిశ్వేశా వలలో

పండ్లోయి పండ్లు వలలో

ఏం పండ్లోగానీ వలలో

ఎంతా ఘుమ ఘుమ వలలో

చూసెటోరెగానీ వలలో

కొనెటోర లేరు వలలో

ఆన్నించి ఆ బండీ వలలో

వేముడాలాదాకా వలలో

వేముడాల రాజన్న వలలో

పండ్లోయి పండ్లు వలలో

ఏం పండ్లోగానీ వలలో

ఎంతా ఘుమ ఘుమ వలలో

చూసెటోరెగానీ వలలో

కొనెటోరె లేరు వలలో

ఆన్నించి ఆ బండీ వలలో

అన్నసాగరం దాకా వలలో

అన్నసాగరంలోని వలలో

ఆ కాలీమాతా వలలో

చూసేనె పండ్లన్నీ వలలో

దింపేను బండ్లన్నీ వలలో